9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

అమరావతి సంపుటి : 8 సంచిక : 28 పేజీలు : 4 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక వెల : రూ.2.00 | సోమవారం 31, జూలై - ఆదివారం 06, ఆగస్ట్ 2023

AMARAVATI VOL : 8 ISSUE:28, PAGES : 4 | ANDHRA PRADESH CAPITAL FIRST TELUGU WEEKLY PRICE: RS.2.00 | Mon 31, Jul - Sun 06, Aug2023

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్




● విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ శ్రీ అబ్దుల్ నజీర్.

● విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో (7-28-2023) ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ శ్రీ ధీరజ్ సింగ్ ఠాకూర్.

● హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గోన్న ముఖ్యమంత్రి వైయస్.జగన్

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కె వి రాజేంద్రనాథ్‌రెడ్డి, పలువులు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి (పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, హెూంశాఖ మంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, ఉన్నతాధికారులు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపిన సిఎం వైఎస్.జగన్.

అనంతరం హై టీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్.జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.

త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ.
ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ దేవుని కరుణాకటాక్షాలు మన రాష్ట్రంపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## సిఎస్ అధ్యక్షతన రాష్ట్ర కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం

■ కామన్ సర్వీసు కేంద్రాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు
■ రిటైల్ పెట్రోల్,ఎల్పిజి విక్రయ కేంద్రాలుగా పిఏసిఎస్ లను తీర్చిదిద్దాలి
■ జన ఔషధి మందుల విక్రయ కేంద్రాలుగా పిఏసిఎస్‌లు,డిసియంఎస్ లు
■ సహకార పరపతి సంఘాలను ఆర్థికంగా మరింత పరిపుష్టం చేయాలి
■ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



**రాజధాని వార్తలు,** విజయవాడ,28 జూలై:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈసమావేశంలో ప్రధానంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం,సహకార బ్యాంకులను మరితం పటిష్టవంతం చేయడం,సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించడం,జాతీయ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం,నేషనల్ కొఆపరేటవ్ డేటా బేస్ వంటి వివిధ అజెండా అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది.ఈసమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అంశంపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో విస్తృతంగా చర్చించారు.

ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ,సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ సహకార సంఘాలను డిజిటలైజేషన్ చేసేందుకు 60:40 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.14.93 కోట్లు విడుదల చేశాయని తెలిపారు.కంప్యుటరైజేషన్ పూర్తి అయితే పిఏసిఎస్ లు బ్యాంకు బ్రాంచ్ లుగా బ్యాంకింగ్ సేవలు అందిస్తాయన్నారు.ముఖ్యంగా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ప్రపంచ స్థాయి ధాన్యం నిల్వ కేంద్రంగా రాష్ట్రంలోని ఒక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని గుర్తించాల్సి ఉండగా అందుకు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలోని మృత్యుంజయ విశాల సహకార పరిపతి సంఘం(LSCS) ను ఎంపికైనట్టు ఆయన సిఎస్ జవహర్ రెడ్డికి వివరించారు.

కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తించిన 300 సేవలను అందించేందుకు రాష్ట్రంలో 1900 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా రిజిష్టర్ చేయుటలో భాగంగా 1519 సంఘములు దరఖాస్తు చేసుకోగా వాటిలో 1371 సంఘాలను అనుసంధానిచగా వాటిలో ఇప్పటికే 228 సంఘములు కామన్ సర్వీస్ సేవలను అందిస్తున్నాయని వివరించారు.రాష్ట్రంలోని మిగతా అన్నిపిఏసిఎస్ లలో ఈవిధమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సహకారశాఖ అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రిటైల్ పెట్రోల్,ఎల్.పి.జి.స్టేషన్లను ఏర్పాటు చేయటలో భాగంగా 83 సంఘాలను ఎంపిక చేయగా అందులో 31 సంఘాలు ఎన్ఓసిలు పొందాయని మరో 52 సంఘాల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అధికారులు వివరించారు.

జన ఔషది కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా ఏర్పాటుకు సంబంధించి 137ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు(పిఏసిఎస్),12 జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు(డిసిఎంఎస్) ప్రాథమిక లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోగా వాటిలో 94 పిఏసిఎస్ లు,10 డిసిఎంఎస్ లు పూర్తి స్థాయి లైసెన్స్ లు పొందాయని తెలిపారు.ఏలూరులోని జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఇప్పటికే జన ఔషది కేంద్రాన్ని నిర్వహిస్తోందని అధికారులు సిఎస్ కు వివరించారు.


పియం కుసుమ్(Prime Minister Kisan Urja Suraksha evam Utthan Mahabhiyan) పథకం క్రింద పంచాయితీ స్థాయిలో పర్యావరణ హిత ప్రాజెక్టులను పిఏసిఎస్ ల ద్వారా ఎంపిక చేయుటలో అడుసుమిల్లి విశాల సహకార పరపతి సంఘం(ఎల్ఎస్సిఎస్)బాపట్ల వారు సోలార్ ఫోటో వోల్టాయిక్ మాడ్యుల్ ను ఉపయోగించుటకు ముందుకు వచ్చారని వివరించారు.

సహకార బ్యాంకులను బలోపేతం చేయుటలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు పట్టణ సహకార బ్యాంకులు రూపొందించిన తాజా నిర్దేశాలకు అనుగుణంగా కొత్తగా పట్టణ సహకార బ్యాంక్ బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని వివరించారు. డిసిసిబిల్లో కొత్త బ్రాంచ్ లు ఏర్పాటు చేసేందుకు ఆర్బిఐకి దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే 29 లైసెన్స్ లను మంజూరు చేశారు.మిగతా వాటికి కూడా ఆగష్టు 15లోగా లైసెన్స్ పొందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.సహకార బ్యాంకుల ద్వారా ఆధార్ ఆదారిత చెల్లింపులు చేసేందుకు వీలుగా సహకార బ్యాంకులను సంసిద్ధం చేయడం జరుగుతోందని వివరించారు.మూడు జాతీయ స్థాయి బహుళ రాష్ట్ర సహకార సంఘాలను ఒకే గొడుగు క్రింద రిజిష్టర్ చేయటం మరియు ప్రాథమిక,జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి సంఘాలు బహుళ రాష్ట్ర సహకార సంఘాలైన జాతీయ సహకార ఎగుమతుల సంస్థ(NCEL),భారతీయ విత్తనాల సహకార సమితి (BBSSL),జాతీయ సహకార ఆర్గానిక్స్ సంస్థ (NCOL) సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించటం జరుగుతోందని తెలిపారు.

సహకార సంఘాల సమీకృత జాతీయ డేటా బేస్ సెంటర్ ఏర్పాటు చేయట విషయమై అన్ని సంఘముల వివరాలను డేటా బేస్ లో నమోదు చేయటమైనదని రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోఆరేటివ్ సొసైటీస్ ఎ బాబు వివరించారు.ఎఐఎఫ్ పథకం క్రింద నిర్మించబడిన గోదాములను త్వరలో సంఘములకు అప్పగించి వాటిని వినియోగించుటకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.పైఅంశాలపై సమగ్రముగా చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈసమావేశంలో వ్యవసాయ,పశుసంవర్ధకశాఖ స్పెషల్ సిఎస్ గోపాల కృష్ణ ద్వివేది, వ్యవసాయ,అదనపు సిసిఎల్ఏ ఇంతియాజ్,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తూ-జగనన్న విదేశీ విద్యాదీవెన




**రాజధాని వార్తలు,అమరావతి:పేదవిద్యార్థులు సైతం ప్రపంచంలోని టాప్ యూనివర్శిటీల్లో ఉన్నతవిద్యా కోర్సులు అభ్యసించేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తూ... జగనన్న విదేశీ విద్యాదీవెన.**

**జగనన్న విదేశీ విద్యాదీవెన కింద అర్హులైన 357 మంది విద్యార్థులకు క్యాంపు కార్యాలయలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.45.53 కోట్లు జమ చేసిన సీఎం వైయస్.జగన్.**

### ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం

**357 మంది విద్యార్థులకు రూ.45.53 కోట్లు**

దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. మంచి కాలేజీలలో సీట్లు వచ్చి కూడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ.. ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్నిరకాలుగా తోడ్పాటు నిస్తుంది. వారికి ఒక భరోసా ఇస్తుంది. విదేశాల్లో ఉన్నత విద్యకోసం అటువంటి మంచి కాలేజీలలో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 357 మంది పిల్లలకు ఫీజుల కింది రూ.45.53 కోట్లు ఇవాళ పిల్లల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం.

ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా ఎక్కడా వివక్ష, లంచాలు లేకుండా అమలు చేస్తున్నాం. ఏ ఒక్కరికైనా క్యూఎస్ లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిల్చిన టాప్ %--%50 విద్యా సంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా.. అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలు రూ.1.25 కోట్ల వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నాం. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు... వారి విమాన ఛార్జీలు, వీసా ఛార్జీల దగ్గర నుంచి మొదలుపెట్టి ప్రతి అడుగులోనూ వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నాం.

### టాప్ కాలేజీలు చూస్తే...

ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే... ఫీజులు ఏ రకంగా ఉన్నాయి ? ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు, పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా ? అని గమనిస్తే...

చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ రూ.1.32 కోట్లు, యూనివర్సిటీ ఆఫ్ మాంఛెస్టర్‌లో ఎంఎస్ రూ.1.02 కోట్లు, కార్నిగిమిలన్ యూనివర్సిటీలో టెపర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ రూ.1.16 కోట్లు, లండన్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ రూ.1.13 కోట్లు, కొలంబియా యూనివర్సిటిలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ యూనివర్సిటీలో ఎంఎస్ రూ.1.09 కోట్లు, ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్‌లో ఎంబీఏ రూ.88 లక్షలు, హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఏంబీఏ రూ.68.86 లక్షలు, ఎంఐటీలో స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజిమెంట్‌లో రూ.67 లక్షలు, యూసీ బర్క్‌లీలో ఎంఎస్ రూ.61 లక్షల నుంచి రూ.2.06 కోట్ల వరకూ ఫీజులు ఉన్నాయి. ఉదాహరణగా పది మంచి విద్యాసంస్థలు గురించి చెప్పాను.

### మన పిల్లలు లీడర్లు కావాలని..

ఇలాంటి ప్రపంచప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా.. సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత యూనివర్సిటీల్లో చదవడం సాధ్యమేనా ? అన్నది మొట్టమొదట నేను ఈ పథకం గురించి అనుకున్నప్పుడు నాకు తట్టిన మొదట ఆలోచన. ఇలాంటి కాలేజీలలో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే.. రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈఓలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుంది. పెద్ద స్థాయిలోకి వెళ్లే అవకాశం వస్తుంది.

ఇటువంటి కాలేజీలలో సీట్లు సాధించిన మన పిల్లలను మనం సపోర్టు చేయాలని నిర్ణయించుకున్నాం. అలా చేయకపోతే... ఏ రకంగా మన పిల్లను, మన రాష్ట్రాన్ని లీడర్లుగా చూడగలుగుతాం అన్నది ఈ ఆలోచనలకు ప్రేరేణ.

### గత ప్రభుత్వంలో అరకొరగా..

గతంలో పరిస్థితి చూస్తే.. కేవలం రూ.10 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు అయితే రూ.15 లక్షలు మాత్రమే ఇచ్చేవారు. ఈ అమౌంట్ ఎక్కడ? ... మనమిస్తున్న రూ.1.02 కోటి, రూ.1.16 కోట్లు, రూ.1.09 కోట్లు, రూ.87 లక్షలు, రూ.70 లక్షలు, రూ.1.32 కోట్లు ఫీజు ఎక్కడ ?

గతంలో ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు ఇచ్చారు. అక్కడ కూడా ప్రతిదానిలో కోత పెట్టేవారు. దరఖాస్తు చేసుకున్నవారందరికీ దొరికేది కాదు. సాచ్యురేషన్ విధానం లేదు. సిఫార్సులతో ఇచ్చేవారు. అది కూడా సక్రమంగా ఇవ్వకుండా 2016-17 నుంచి దాదాపు రూ.318 కోట్లు బకాయిలు పెట్టి ఈ పథకాన్ని నీరుకార్చే ప్రయత్నం చేశారు.

### మన ప్రభుత్వంలో

ఈ రోజు మనం ఆ పథకానికి పూర్తిగా మార్పుతీసుకుని వచ్చి... సాచ్యురేషన్ విధానంలో ఏ ఒక్కరికైనా అర్హత ఉండి, టాప్ - 50 కాలేజీలు, దాదాపు 320 ఫ్యాకల్టీలలో సీట్లు ఎవరికి వచ్చినా వర్తింపు చేస్తున్నాం. గతంలో ఆదాయపరిమితి రూ.6లక్షలు ఉంటే దాన్ని రూ.8లక్షల వరకూ పెంచి సాచ్యురేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటే చాలు.. అర్హత ఉంటే రూపాయి లంచం ఇవ్వకుండా... వివక్షకు తావు ఇవ్వకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అత్యంత పారదర్శకంగా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మన పిల్లలకు తోడుగా ఉండే గొప్ప అడుగులు వేస్తూ దేవుడి దయతే చేయగలిగాం.

### విప్లవాత్మక అడుగు.

ఇదో విప్లవాత్మకమైన అడుగు. రాబోయే రోజుల్లో, రాబోయే తరాలు ఆంధ్రరాష్ట్ర ఖ్యాతిని గుర్తుంచుకునే విధంగా.. ఈ రకంగా సపోర్ట్ చేస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదు. ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే టాప్-50 కాలేజీలు, 21 ఫ్యాకల్టీలలో దాదాపు 320 కాలేజీలలో ఎవరికి సీటు వచ్చినా.. పారదర్శకంగా సపోర్టు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

ఇదొక విప్లవాత్మకమైన అడుగుగా చరిత్రలో మిగిలిపోతుంది. ఈ పిల్లలు గొప్పగా ఎదగాలి. పెద్ద కంపెనీల్లో సీఈఓలుగానూ, పెద్ద పెద్ద స్థాయిలో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

### నాలుగు విడతలుగా స్కాలర్‌షిప్

ఈ స్కాలర్‌షిప్ పథకాన్ని నాలుగు విడతలుగా అమలు చేస్తున్నాం. ఇమ్మిగ్రేషన్ కార్డు పొందిన విద్యార్థులకు వెంటనే తొలివిడత, ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలు అనంతరం రెండో విడత, రెండో సెమిస్టర్ టెర్మ్ ఫలితాలు విడుదలైనప్పుడు మూడో విడత, విజయవంతంగా నాలుగో సెమిస్టర్ పూర్తి చేసి, మార్క్స్ షీటు అప్‌లోడ్ చేసిన తర్వాత చివరి విడతగా నాలుగో వాయిదా కూడా పిల్లలకు ఇచ్చే విధంగా దీన్ని డిజైన్ చేశాం.

అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ పిల్లలందరికీ ఈ టాప్%--%50 కాలేజీలలో, 21 ఫ్యాకల్టీలలో ఎక్కడ సీటు వచ్చినా... దరఖాస్తు పెట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుంది. తోడుగా ఉంటుందని భరోసా ఇస్తున్నాను.

ఈ కార్యక్రమం వల్ల మన పిల్లలకు ఇంతా మంచి జరగాలని,ఆ తల్లిదండ్రుల మీద ఎటువంటి భారం పడకూడదని, అప్పులపాలవుతామనే భయం లేకుండా తల్లిదండ్రులు ఆ పిల్లలను గొప్ప చదువులకు పంపించాలని, పిల్లలకు కూడా తమ తల్లిదండ్రులు అప్పులు చేసి తమను పంపించారన్న బాధ ఎక్కడా ఉండకూడదనే ఈ పథకాన్ని రూపొందించాం. ఆ పిల్లలు అక్కడకు వెళ్లి గొప్పగా చదివి మన రాష్ట్ర ఖ్యాతిని ఇంకా పెంచాలన్న మంచి సంకల్పంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి దేవుడి ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను.

Ayurvedic Consultation
Dr. Viswanath
9393990138



రాజధాని వార్తలు

## అమరావతిని అభివృద్ధి ప్రారంభించేది ఎప్పుడు ?

ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఊహించినట్లుగా రాజధానిని తరలించాలన్నా, మూడు రాజధానులు ఉండాలన్నా సుప్రీంకోర్టు ఏమీ చెప్పకపోవటంతో ఏపీ హై కోర్ట్ తీర్పుతో నేటికీ అమరావతి మాత్రమే రాజధానిగా మిగిలిపోయింది. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పును కాదంటేనే తప్ప ఆంధ్ర ప్రదేశ్ లోని వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానులను కలిగి ఉండే అవకాశం లేదు. కాబట్టి ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని అమరావతి కోసం పూల్ చేసిన 30 వేల ఎకరాలకు పైగా భూమి ఇప్పటికీ అభివృద్ధి కి నోచుకోలేదు. అభివృద్ధి దిశగా ప్రభుత్వం ఇప్పటికైనా అడుగులు వేయాలి.

ఆర్5 జోన్ లో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చేసిన చేస్తున్న పనులు రాకెట్ స్పీడ్ తో చేస్తున్నారనతోయం లో సందేహం లేదు. మరి రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన చిన్న సన్న కారు రైతులు ప్రభుత్వం ఎప్పటి నుంచి అభివృద్ధి పనులు చేపడుతుందా అని ఎదురు చూస్తున్నారు. ఆ రైతులు గతంలో తమ వ్యవసాయ భూములిచ్చినందుకు ప్రతిఫలంగా ఎల్‌పిఎస్ ప్లాట్‌లు పొందారు. ప్రభుత్వం రాజధానిని అభివృద్ధి చేయకపోతే ఎల్‌పిఎస్ ప్లాట్లు రైతులకు పనికిరావు. రైతులకు ఇతర ఆదాయ వనరులు లేనందున ఎల్‌పిఎస్ ప్లాట్ల కు కావలసిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సత్వరంగా చేయాలనీ వారు కోరుతున్నారు. ఇటీవల రాజధాని అమరావతి అని నిర్ధారించడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని గమనించాలి. ఈ మేరకు రాష్ట్ర బీజేపి చీఫ్ డి.పురంధరేశ్వరి చేసిన మాటలు, అనేక సభలలో ఆమె వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకుని అమరావతే రాజధానిగా బీజేపీ కట్టుబడి ఉందనడంలో ఏమాత్రము అనుమానం లేదు. అలాగే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ, ఐయూఎంఎల్ వంటి పార్టీలన్నీ అమరావతికి అనుకూలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి, రైతులకు ఇచ్చిన ఎల్పీఎస్ ప్లాట్లను అభివృద్ధి చేయాలి. రైతులకు తప్పకుండా నచ్చుతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వారు గుర్తుంచుకుంటారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం రాజధాని అమరావతి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వాణిజ్య అవసరాలకు కేటాయించిన భూముల అభివృద్ధి ద్వారా అనేక అంతర్జాతీయ, స్థానిక కంపెనీలు తమ కార్యకలాపాలు సాగించేందుకు అమరావతి లోని ఒక గొప్ప అవకాశం. ఇది ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయ్., తద్వారా ఖచ్చితంగా ఆంధ్ర రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూరుస్తుంది. ఎటువంటి ఆలస్యం చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని అమరావతి దశ దిశను మార్చాలన్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆశిస్తున్నా.

# మాదకద్రవ్యాల మత్తు వదలరా...

**మానవ** శరీరానికి హాని కలిగించే పదార్థాలే మాదక ద్రవ్యాలు వీటినే డ్రగ్స్ అని కూడా అంటారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనం. యువత ఆల్కహాలు, మాదక ద్రవ్యాల మత్తులో జోగుతుండటం దేశ భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తోంది. మాదక ద్రవ్యాల సరఫరాదారులు యుక్త వయస్కులను లక్ష్యంగా చేసుకుంటారని, వాటి సరఫరా ఒక చెయిన్‌లా సాగుతుందని పోలీసులు చెబుతున్నారు.

రద్దీగా ఉండే ప్రాంతాల్లోని కిళ్లీ దుకాణాలు, కాఫీ షాపుల ద్వారా కూడా వీటి సరఫరా జరుగుతోంది. బడి పిల్లలకు కూడా మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయంటూ 2017లో తెలంగాణ పోలీసులు ఆందోళనకర అంశాలు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇప్పటికీ వరుసగా మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉ న్నాయి. కొత్త ఏడాది ప్రారంభానికి ముందు, తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖ, విజయవవాడ, వరంగల్ నగరాల్లో గంజాయి, హెరాయిన్, ఎల్ఎస్‌డీ వంటి మాదక ద్రవ్యాలు పెద్దఎత్తున సరఫరా జరుగుతుందన్నారు. 2020 నుంచి డ్రగ్స్ రవాణా బాగా పెరిగింది. సమాచారం అందినప్పుడు కొన్నిసార్లు ముందుగానే పట్టుకుంటున్నప్పటికీ, అసలు వాటి తరలింపును నివారించడం మూలాలను నిర్మూలించడం ఎందుకు సాధ్యం కావడం లేదనేది ప్రశ్నగానే మిగిలింది.

దుకాణాల్లో, లారీల్లో, ట్రక్కుల్లో, రైళ్లలో నిత్యం పట్టుబడుతున్న గంజాయి కేసులు సమస్య తీవ్రతకు అద్దంపడుతోంది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎంత మంది పోలీసులు పహారా కాసినా కేసులు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. ఇది కేవలం నిఘా విభాగాలు, నియంత్రణ వ్యవస్థలు, దర్యాప్తు సంస్థల బాధ్యత మాత్రమే కాదు. కళ్ల ముందు పిల్లల జీవితాలు బుగ్గిపాలవుతుంటే ప్రభుత్వాలను నిందిస్తూ కూర్చోకుండా మనమంతా బాధ్యత తీసుకోవాలి. అందుకుగాను యువతలో అవగాహన, చైతన్యం తీసుకురావాలి.

### మాదక ద్రవ్యాల వాడకం ఎలా మొదలువుతోంది?

వ్యక్తిగత జీవితంలో సమస్యలు, ఒత్తిడిని నివారించేందుకు, చెడు సహవాసాలు, తల్లిదండ్రులు ఎక్కువ మొత్తంలో డబ్బును ఇవ్వడం వంటివి యువతరాన్ని మాదక ద్రవ్యాలకు చేరువ చేస్తోంది.

### మాదక ద్రవ్యాలలోని రకాలేంటి?

మాదక ద్రవ్యాలను తీసుకోవడంతో కేంద్ర నాడీ వ్యవస్థ, శరీర అవయవాలతో పాటు మెదడు పై ప్రభావం చూపిస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. సీఎన్ఎస్ డిప్రెసెంట్లు (కేంద్ర నాడీ వ్యవస్థ మొద్దుపరిచే) సీఎన్ఎస్ స్టిమ్యులంట్‌లు (నాడీ మండలాన్ని అతిగా స్పందింప చేసేవి) , హాల్యుజినేషన్స్(భ్రాంతికి లోనుచేసేవి) అనస్థెటిక్స్ (మత్తును కలిగించే) ఉంటాయి. నార్కోటిక్ అనాల్జెసిక్స్ , సీఎన్ఎస్ స్టిమ్యులంట్‌లు గుండె కొట్టుకునే వేగాన్ని పెంచి రక్త పోటు పెరిగేలా చేస్తాయి. లేదా శరీరానికి ఉద్రేకాన్ని కలిగిస్తాయి. కూల్ డ్రింక్‌లో కలిపి తీసుకునే టాబ్లెట్లు కూడా కిడ్నీలపై ఉండే ఆడ్రెనలిన్ హార్మోనును ఉత్తేజపరుస్తాయి. ద్రవ రూపంలో దొరికే ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైథ్లమైడ్ ట్యాబ్‌లెట్లను మూడ్ మార్చే రసాయనాలని చెబుతారు). ఎండీఎంఏ మిథలీన్ డైఆక్సీమేథామ్ఫెటామైన్ లను పార్టీలలో వాడే మత్తుమందుగా చెబుతారు.

### మాదక ద్రవ్యాల ప్రభావం

ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన తర్వాత జీవన శైలి మారిపోయి, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను మర్చిపోతారు సాధారణంగా సిగరెట్‌తో కలిపి తీసుకునే కొకైన్,




గంజాయిలాంటివి తీసుకోగానే ఉద్రేకానికి లోనవుతారు. ఆగకుండా నవ్వడం, ఆనందపు అంచుల్లో ఉన్నట్లు ఊహించుకుంటూ ఉంటారని సైకాలజిస్టులు చెబుతున్నారు.

### బాధితులను గుర్తించడమెలా?

మాదకద్రవ్యాలకు అలవాటు పడటంతో ఆకలి తగ్గిపోతుంది. నిద్ర పట్టదు. అల్సర్లు, క్రామ్పు వస్తాయి. జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. నిద్రలో సమస్యలు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్‌లతోపాటు అందరితో గొడవలు పడుతుంటారు. చేతులు, కాళ్ళు వణకడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జుట్టు ఎండిపోయి, వయసు మీరిపోయినట్లు కనిపిస్తారు. మాటలో తడబాటు కలుగుతుంది. కళ్ల కింద నల్లని వలయాలు ఏర్పడతాయి. కొంత మంది డ్రగ్స్ కొనుక్కోవడం కోసం దొంగతనాలు చేస్తారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల నిజమైన ఆనందాన్ని కోల్పోవడం, కోపంగా, దురుసుగా ప్రవర్తించడం, వాటి ప్రభావంలో ప్రమాదాలకు గురి కావడం లాంటివి జరుగుతుంటాయి. ఈ వ్యసనానికి గురైన వారు ఆత్మహత్య ప్రేరేపణకు గురవుతారు.

వీరంతా ఒకే సిరంజితో ఇంజెక్షన్లు ద్వారా తీసుకోవడం వల్ల హెచ్ ఐ వి లాంటి వ్యాధులకు గురయ్యే ముప్పు ఉంటుంది. గంజాయి లాంటివి తీసుకునేటప్పుడు స్కిజో ఫ్రేన్నియాలాంటి తీవ్రమైన మానసిక సమస్యలు కనిపించడంతో పాటు మూడ్ స్వింగింగ్, మానసిక ఒత్తిడి, ఆందోళన కలుగుతాయి.

భారత ప్రభుత్వం 1985లోనే మాదక ద్రవ్యాల వ్యతిరేక చట్టం 'ఎన్ డీపీఎస్' (నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబస్టెన్సెస్) తీసుకువచ్చింది. తర్వాత పలు సవరణలతో ఈ చట్టాన్ని పటిష్టం చేసింది. అయితే చట్టాలెన్ని చేసినా ప్రజల దృక్పథంలో మార్పు రానంతకాలం ఇవి కేవలం కాగితాలకే పరిమితం కాక తప్పదు.

క్రమశిక్షణాయుత విద్య

అతి భయంకరమైన డ్రగ్స్ భూతానికి మానవ వనరులన్నీ నిర్వీర్యమైపోతున్నాయి. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత చేయలేని దుర్మార్గమంటూ ఏదీ లేదు. మత్తులో చిత్తయి, వారి అలవాట్లకు, అవసరాలకు సంఘ విద్రోహుల వలలో చిక్కిన యువత అసాంఘిక కార్యకాలాపాల వైపు పయనించడం ఆందోళన కలిగించే విషయం. దీనిని నివారించేందుకు క్రమశిక్షణాయుత విద్యావిధానం రావాలి. నూతన విద్యావిధానంలో మరికొన్ని మార్పులు చేసి, విలువలకు అగ్రతాంబూలమివ్వాలి. టీనేజ్ నుంచే ఆల్కహాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కలిగించి సరైన నడవడికను రూపొందించాలి.

### డ్రగ్స్ లేని సమాజం కోసం..

డ్రగ్స్‌కు బానిసలై ఉగ్రవాదులుగా మారి సమాజానికి చీడపురుగుల్లా తయారవుతున్న వీరి వలన అభివృద్ధి ఆగిపోతోంది. విద్య, వైద్య, ఆరోగ్యం, అభివృద్ధి వంటి వాటిపై ఖర్చుపెట్టాల్సిన నిధులను ఉగ్రవాదుల అణచివేత, బాహ్య, ఆంతరంగిక, అసాంఘిక శక్తులను అడ్డుకోవడానికే వెచ్చించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితులు మారేందుకు డ్రగ్స్ ను యువత నుంచి దూరం చేయాలి. డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందించడానికి జాతీయ, అంతర్జాతీయ సమాజం మరింత కృషి చేయాలి. డ్రగ్స్ మహమ్మారిని పారదోలి వివేకవంతమైన సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి.




## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగలనేదే నారా లోకేష్ లక్ష్యం

- నారా లోకేష్ సహకారంతో 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ
- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- శిక్షణ పొందిన "19"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ

**మంగళగిరి, జూలై 28:** పేదల జీవితాల్లో వెలుగులను నింపాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా 19వ బ్యాచ్‌లో మంగళగిరి పట్టణం, మండలానికి చెందిన 40 మంది మహిళలు 60 రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరికి మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం సర్టిఫికెట్లు, ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగలనేదే లక్ష్యంగా నారా లోకేష్ ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి నారా లోకేష్ అందజేస్తున్న ఉచిత కుట్టు మిషన్లు బాగా ఉపయోగపడుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేస్తారని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఆకుల జయసత్య, మంచికలపూడి వైష్ణవి, వింజమూరి ఆశాబాల, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, గడ్డిపాటి అపర్ణ, అప్పల శాంతి, దామర్ల పద్మజ, యలమంచిలి పద్మజ, కానూరి నాగలక్ష్మి, యర్రంశెట్టి సునిత, కానూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒకటి నుంచి ప్రాజెక్టుల సాక్షిగా జగన్ వైఫల్యాలను, జనం ముందు ఎండగట్టనున్న చంద్రబాబు

- ఆగస్ట్ 1 నుంచి 10వరకు రాష్ట్రంలోని ప్రాజెక్టుల సందర్శనకు టీడీపీ అధినేత.
- సాగునీటి, వ్యవసాయరంగాల్ని భ్రష్టుపట్టించిన జగన్ చేతగానితనం, అసమర్థతను ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచనున్న చంద్రబాబు.
- సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని చంద్రబాబు కళ్లకుకట్టినట్టు ఆధారాలతో సహా మీడియాసాక్షిగా ప్రజలకు చెప్పారు
- మేం చెప్పినవాటిపై స్పందించకుండా బుద్ధిలేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడే రాంబాబుకి ప్రజలే బుద్ధిచెబుతారు.
- సొంత నియోజకవర్గంలోని కాలువల్లో పూడిక, తూటుకాడ తొలగించలేని రాంబాబు, ప్రాజెక్టుల గురించి చెబుతుంటే, ప్రజలు నవ్వుతున్నారు
- అచ్చెన్నాయుడు

**మంగళగిరి:** దోపిడీ, ఎదురుదాడి, హత్యరాజకీయాలు తప్ప జగన్ కు అభివృద్ధి, సంక్షేమం పట్టడం లేదని, అతని నాలుగేళ్ల పాలనతో ప్రజలకు అర్థమైందని, రాష్ట్రాభివృద్ధికి కీలకమైన సాగునీటి, వ్యవసాయరంగాల్ని చేతగానితనం, అసమర్థత తో జగన్ భ్రష్టు పట్టించాడని, ఆయా రంగాల్లో జగన్ వైఫల్యాలను ఎత్తిచూపడానికే ఆగస్ట్ 1 నుంచి 10 వరకు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లనున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడిన వివరాలు ఆయన మాటల్లోనే క్లుప్తంగా ...!

" అవినీతి, అధికారమత్తులో ఏపీ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన జగన్ రెడ్డి ప్రధానరంగాలైన సాగునీటి, వ్యవసాయరంగాల్ని పూర్తిగా భ్రష్టు పట్టించాడు. దేశానికి అన్నంపెట్టే రైతులు కాడి వదిలేసి, పంటల విరామమే నయమని, ఎందుకు వ్యవసాయం చేయాలనే స్థితికి వచ్చేలా చేశాడు.



వ్యవసాయం బాగుకి సాగునీటి రంగమే కీలకమనే ఇంగితం జగన్ కు లేకపోవడం బాధాకరం. టీడీపీప్రభుత్వం ప్రారంభించి, 60 నుంచి 80 శాతం వరకు పనులు పూర్తైన అనేక ప్రాజెక్టుల్ని అటకెక్కించాడు. 69 నదులు రాష్ట్రంలో ఉండటం నిజం గా ప్రజలకు, రైతాంగానికి ఎంతో ప్రయోజనకరం. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి లాంటి ప్రధాన నదులుండి రాష్ట్రంలో ఎందుకు సాగు పెరగడం లేదనే ఆలోచన జగన్ చేయకపోవడం నిజంగా రైతుల దౌర్భాగ్యమనే చెప్పాలి. టీడీపీ, ఇతరపార్టీలు, ప్రజలు ప్రశ్నిస్తే ఎదురుదాడి చేయడం తప్ప సమాధానం చెప్పలేని దుస్థితి జగన్ ది.

### చంద్రబాబు ఐదేళ్లలో రూ.62వేలకోట్లు ఖర్చుపెడితే, జగన్ 22వేలకోట్లతో సరిపెట్టాడు...

ఉమ్మడి రాష్ట్రంలో స్వర్గీయ ఎన్.టీ.ఆర్ సాగునీటి ప్రాజెక్టులకు బీజంవేస్తే, చంద్రబాబు కొత్తవి నిర్మించి సాగు విస్తీర్ణం పెంచారు. సాగునీటి రంగంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని గొప్పపనుల్ని ఎన్.టీ.ఆర్, చంద్రబాబు చేసి చూపించారు. 2014-19లో టీడీపీప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి రూ.62 వేల కోట్లు ఖర్చుపెడితే, జగన్ రెడ్డి నాలుగేళ్లలో రూ.22 వేలకోట్లు కూడా పెట్టలేదు. జగన్ కు అత్యంత ఆప్తుడైన ఇరిగేషన్ అధికారే (ఈ.ఎన్.సీ) చంద్రబాబు ఐదేళ్లలో రూ.1680 కోట్లు ఖర్చుపెట్టి, ఉత్తరాంధ్రలోని సాగు నీటి ప్రాజెక్టుల్ని, ఎంతశాతం పూర్తిచేశాడో చెప్పాడు. జగన్ ఈ నాలుగేళ్లలో కేవలం రూ.320కోట్లే ఖర్చుపెట్టాడని, అదీ పనులు చేయడానికి కాకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని చెప్పాడు. మా ప్రభుత్వం ఎంతఖర్చుపెట్టిందో ఈ ప్రభుత్వం వద్దే వివరాలు ఉన్నాయి. పోలవరంసహా, రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతుల్ని చంద్రబాబు మీడియాసాక్షిగా ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్టు వాస్తవాల్ని రైతులకు తెలియచేశారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సాయం అందించి, వారికి అండగా నిలిచి, ఎలా ఆదుకున్నామో, ఈ ప్రభుత్వంలో రైతులకు ఆత్మహత్యలు తప్ప, మరో గత్యంతరం లేని పరిస్థితి ఎందుకొచ్చిందో వివరించారు. 2014 నుంచి 2019 మధ్యకాలం రైతులకు, వ్యవసాయానికి స్వర్ణయుగమైతే, 2019 నుంచి రాక్షస యుగమనే చెప్పాలి.

### 1 నుంచి 10 వరకు చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన... ప్రాజెక్టుల వద్దే బస

రాష్ట్రంలోని ప్రాజెక్టుల దుస్థితిని తెలియచేసి, ప్రజల్ని చైతన్యపరచడానికి ఆగస్ట్ 1 నుంచి 10 వరకు చంద్రబాబు ప్రాజెక్టుల వద్దకు వెళ్లనున్నారు. టీడీపీ ప్రభుత్వంలో కళకళలాడిన సాగునీటిప్రాజెక్టులు, రైతన్నల ముఖాలు నేడు వెలవెలబోతు న్న తీరుని ఆయన ప్రజలకు వివరిస్తారు. పెన్నా నది నుంచి వంశధార వరకు రాష్ట్రంలోని అన్ని నదులపై ఉన్న ప్రాజెక్టుల్ని పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలముందు ఉంచనున్నారు. అన్ని జిల్లాలకు వెళ్లి టీడీపీహయాంలో ఏ ప్రాజెక్ట్ కు ఎంత ఖర్చు పెట్టి, ఎంతపూర్తిచేశాం.. ఎన్ని ఎకరాలకు నీరిచ్చామనే వాస్తవాలు తెలియచేస్తారు. అధికారికంగా జీవోలు ఇచ్చిమరీ జగన్ ఏ ప్రాజెక్టుని ఎలా నాశనంచేశాడో , రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఎలా నిర్వీర్యంచేశాడో వివరిస్తారు.

### ముచ్చుమర్రితో మొదలెట్టి, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులతో ముగిస్తారు..

1వ తేదీన ఉమ్మడి కర్నూలుజిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని ముచ్చు మర్రి ప్రాజెక్ట్ వద్దకు వెళతారు. అక్కడి నుంచి కడపజిల్లా గండికోట ప్రాజెక్ట్.. తరు వాత అనంతపురం జిల్లాలోని ప్రాజెక్టుల్ని సందర్శిస్తారు. అనంతరం చిత్తూరు జిల్లా మదనపల్లెకు వెళ్లి హెచ్.ఎన్.ఎస్ పరిశీలించి, తరువాత తిరుపతి లోని బాలాజీ రిజర్వాయర్ సందర్శిస్తారు. అనంతరం ప్రకాశం జిల్లాలోని గుండ్ల కమ్మ ప్రాజెక్ట్ ను సందర్శిస్తారు. పోలవరం ప్రాజెక్ట్ సందర్శించి, తరువాత ఉత్తరాం ధ్రలోని అన్ని ప్రాజెక్టుల వద్దకు వెళతారు. ప్రాజెక్టుల వద్దే రైతులతో కలిసి బసచే స్తారు. 1 నుంచి 10 వరకు ప్రాజెక్టుల వద్దే ఉండి, ఆయాప్రాజెక్టులు ఎవరి హాయాం లో ఎంతపూర్తయ్యాయో, ఎవరు ఏం చేశారో వివరిస్తా రు.

### చంద్రబాబు 80శాతం పూర్తిచేస్తే, జగన్ 20శాతం చేయలేకపోయాడు..

చంద్రబాబు 80శాతం పూర్తిచేసిన ప్రాజెక్టుల్ని కూడా జగన్ నాలుగేళ్లలో 20 శాతం పూర్తిచేయలేదు. కనీసం వాటిపనులకు పైసా ఖర్చుచేయలేదు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడానికి నిధులు లేవని జగన్ చెప్పడం ముమ్మాటికీ రైతాం గాన్ని వంచించడమే. రైతులతో పాటు, మేధావులు, విజ్ఞులు రాష్ట్రానికి జగన్ చేసిన అన్యాయంపై, సాగునీటి ప్రాజెక్టుల్ని నాశనంచేసిన తీరుపై స్పందించాలి. రాజకీయాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగే చంద్రబాబు పర్యటనను రైతాంగం విజయవంతం చేయాలి. ముఖ్యమంత్రికి అబద్ధాలు, అవినీతి తప్ప మరేవీ పట్టవని తేలిపోయిం ది. చంద్రబాబు వస్తేనే సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తై, రైతాంగానికి, వ్యవసాయానికి మంచిరోజులు వస్తాయనే వాస్తవాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలి.

### బుద్ధిలేకుండా మాట్లాడుతున్న రాంబాబుకి రైతులే బుద్ధిచెబుతారు..

వైసీపీని, జగన్ ను బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి భవిష్యత్ అని ప్రజలు తెలుసుకున్నారు. రైతన్న వెంటిలేటర్ పై ఉంటే, ఇంకా సమయం కావాలంటే ఎలా? నాలుగున్నరేళ్లు అప్పుడు...ఇప్పుడు అని తేదీలు మార్చారు తప్ప, ఒక్క ప్రాజెక్ట్ పూర్తిచేసి, ఎక్కడా కొత్తగా ఒక్క ఎకరాకు నీరిచ్చింది లేదు. 8నెలల్లో ఎన్నికలు వస్తుంటే, ఇంకా సమయంకావాలంటూ, బుద్ధిలేకుండా మాట్లాడుతు న్న అంబటి రాంబాబుకి రైతులే బుద్ధిచెబుతారు. సొంత నియోజక వర్గంలోని పంటకాలువల్లో పూడిక, తూటికాడ తొలగించలేని రాంబాబు ప్రాజెక్టుల గురించి చెబుతుంటే జనం నవ్వుతున్నారు." అని అచ్చెన్నాయుడు ఎద్దేవాచేశారు.

# దేశంలోని కుంభకోణాలను తలదన్నేలా జగన్ రెడ్డి మెడికల్ సీట్ల అమ్మకానికి...ధూళిపాళ్ల నరేంద్రకుమార్




- దేశంలోని కుంభకోణాలను తలదన్నేలా జగన్ రెడ్డి మెడికల్ సీట్ల అమ్మకానికి సిద్ధమయ్యాడు. వైద్యవిద్యసీట్ల వేలంపాటతో దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థుల జీవితాల్ని చిద్రం చేస్తున్నాడు.
- లాభం, అవినీతికోసం దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశల్ని చిదిమేస్తున్నాడు.
- ఎన్.ఆర్.ఐ, మేనేజ్ మెంట్ కోటా పరిధిలోని సీట్లధరను రూ.12, రూ.20లక్షలుగా నిర్ణయించి వేలంపాట పెట్టాడు.
- ప్రజలపై వేలకోట్లభారంవేస్తూ, లక్షలకోట్ల అప్పులు తెస్తున్న జగన్ రెడ్డి, పేద, మధ్యతరగతివర్గాలకోసం రూ.7వేలకోట్లు పెట్టలేడా?
- వైద్యవిద్య సీట్లను అంగడిసరుకుగా మార్చిన జగన్ రెడ్డిని మించిన పెత్తందారు ఎవరూ ఉండరు.
- సీట్ల అమ్మకంద్వారా జగన్ రెడ్డి సాగిస్తున్న నయాదోపిడీ కుహన మేధావులు, జాతిరక్షకులు, ప్రజాసంఘాలకు కనిపించడంలేదా?

**మంగళగిరి:** ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్ల అమ్మకానికి తెరలేపిన జగన్ రెడ్డి, నయా దోపిడీకి శ్రీకారం చుట్టాడని, రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమం త్రి చెప్పడం వెనకున్న దాగిన అసలు వ్యవహారం చూస్తే ఎవరైనా నోళ్లు వెళ్లబెట్టాల్సిందేనని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు.

" దేశంలో వెలుగుచూసిన 2 జీస్కామ్, గడ్డికుంభకోణం వాటిని తలదన్నేలా జగన్ కుంభకోణాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. తన లాభం, అవినీతికోసం పేద, మధ్యతరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశల్ని జగన్ శాశ్వతంగా నీరుగార్చేందు కు సిద్ధమయ్యాడు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన బడుగు, బలహీన విద్యార్థు లకు దక్కాల్సిన మెడికల్ సీట్లను అంగడిసరుకుగా మార్చిన జగన్ రెడ్డిని ఏమనాలో, ఏం చేయాలో ప్రజలే నిర్ణయించుకోవాలి.

నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలనే జగన్ నిస్సిగ్గుగా మెడికల్ సీట్ల వేలంతో, ఆయా వర్గాలనే ముంచేస్తున్నాడు. కష్టపడి, అప్పులుచేసి తమపిల్లల్ని డాక్టర్లను, ఇంజనీర్లను చేయాలని కలలుగనే తల్లి దండ్రుల ఆశల్ని జగన్ సజీవంగా పాతిపెడుతున్నాడు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని వైద్యవిద్య సీట్లను జగన్ అమ్మకానికి పెట్టాడు. ప్రైవేట్ కాలేజీల తరహాలోనే ప్రభుత్వ కాలేజీల్లోని బీ కేటగిరీ సీట్లను ఎన్.ఆర్ .ఐ కోటా, మేనేజ్ మెంట్ కోటా పేరుతో 50శాతం సీట్లను జగన్ రెడ్డి అమ్మకానికి పెట్టాడు. ఈ నిర్ణయం ముమ్మాటికీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదవిద్యార్థుల పాలిట గొడ్డలిపెట్టు అనే చెప్పాలి. ప్రతిసభలో తాను పేదవాడినని, పేదలపక్షమని, నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అనిచెప్పుకునే జగన్మోహన్ రెడ్డి నిస్సిగ్గుగా ఆయవర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నా డు. జగన్ రెడ్డి నిర్ణయంతో ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా గతంలో లభించే వైద్యవిద్య సీట్లు ఇకపై లభించవు. జగన్మోహన్ రెడ్డి అత్యాశ, దోపిడీ ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు 50శాతం సీట్లు కోల్పోయి, తీవ్రంగా నష్టపోనున్నారు.

### మెడికల్ సీట్ల అమ్మకంకోసమే జగన్ ప్రత్యేకంగా ఏపీమెర్క్ కార్పొరేషన్ పెట్టాడు..

మెడికల్ సీట్ల అమ్మకానికే వైసీపీప్రభుత్వం ప్రత్యేకంగా ఏపీ మెర్క్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం దారుణాతి దారుణం. పేదలకు, పెత్తందారులకు యుద్ధం జరుగుతోం దని చెబుతున్న జగన్ రెడ్డి బీసీలు, మైనారిటీలు, దళిత విద్యార్థులకు దక్కాల్సిన వైద్యవిద్య సీట్లు అమ్ముకోవడం ఏ కోవకు వస్తుందో సమాధానం చెప్పాలి. జగన్ నిర్ణ యం పూర్తిపెత్తందారీ పోకడలకు నిలువెత్తు నిదర్శనంకాదా? ప్రభుత్వ కళాశాలల్లో మేనేజ్ మెంట్ కోటా కింద ఉండే బీ కేటగిరీ వైద్యవిద్య సీట్ల ధరను ఈ ప్రభుత్వం రూ.12 లక్షలుగా, ఎన్.ఆర్.ఐకోటా కింద సీట్లను రూ.20లక్షలుగా నిర్ణయించింది. 12, 20 లక్షలు కట్టి సీట్లు కొని, నాలుగేళ్లపాటు ఇతరఖర్చులన్నీ భరించి వైద్యవిద్య పూర్తి చేసే స్తోమత పేద, మధ్యతరగతి వర్గాలకు ఉంటుందా అని జగన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. పేదలపక్షపాతి అనే వాడు ఎవడైనా పేదలకు అన్యాయం చేసేలా ఇలాంటి నిర్ణయం తీసుకుంటాడా? దేశంలో ఎక్కడాలేని విధంగా జగన్ ఒక్కడే ప్రభుత్వ మెడికల్ కళాశాల ల్లోని వైద్యవిద్య సీట్లను అమ్మకానికి పెట్టాడు. గతంలో 100శాతం సీట్లను నామమాత్రపు ధరలతో భర్తీచేసేవారు. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో అధికారి కంగానే ప్రభుత్వ కళాశాలల్లోని మెడికల్ సీట్లను గంపగుత్తగా అమ్మేస్తారు.

### 750 సీట్లలో దళిత, బీసీ, మైనారిటీలకు అంతిమంగా దక్కేది 125 మాత్రమే..

ప్రభుత్వ నివేదికల ప్రకారం, నేషనల్ మెడికల్ కమిషన్ రాష్ట్రంలో ప్రారంభమైన 5 మెడికల్ కళాశాలలకు కలిపి 750 సీట్లు కేటాయించింది. ఈ మొత్తం సీట్లలో 375 సీట్లు బీకేటగిరీ, ఎన్.ఆర్.ఐ కోటా కిందకు వెళ్తే, ఆలిండియా కోటా కిందకొన్ని సీట్లు పోతే, అంతిమంగా దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు దక్కే సీట్లు అరకొరే. 325 దక్కా ల్సిన చోట, కేవలం 125మాత్రమే దక్కే పరిస్థితి. ఆ 125 సీట్లను దక్కించుకోవడానికే ఆయావర్గాల్లోని విద్యార్థినీ విద్యార్థులందరూ పోటీపడాలి. వారిమధ్య ఏర్పడే పోటీని మరింత పెంచి, సొమ్ముచేసుకోవాలనే ఎత్తుగడ కూడా ఈ ప్రభుత్వం చేస్తోంది. వారితో పాటు మెరిట్ విద్యార్థులు కూడా సీట్లు నష్టపోనున్నారు.

### మెడికల్ సీట్ల అమ్మకంతో అన్నివర్గాలకు జగన్ చేస్తున్న ద్రోహం కుహన మేధావులు, జాతి రక్షకులమని చెప్పుకున్న వాళ్లకు కనిపించడంలేదా?

గతంలో చంద్రబాబు నిర్ణయాలను విమర్శించిన కొందరు కుహానా మేధావులకు ఇప్పుడు జగన్ తీసుకున్న నిర్ణయం కనిపించడంలేదా? వారంతా కళ్లకు గంతలు కట్టుకొని జగన్ విసిరిన పదవుల్ని అనుభవిస్తున్నారు. మేధావివర్గం ముసుగులో టీడీపీ ప్రభుత్వం తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలను తప్పుపట్టిన జస్టిస్ ఈశ్వరయ్య, అజయ్ కల్లం, జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ శామ్యూల్, విజయ్ బాబులాంటి వాళ్లు ఎక్కడున్నారు? కావాలనే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలుచేసి, జాతికోసం పనిచేస్తున్నామని చెప్పుకున్నవారికి, నేడు జగన్ తమజాతులకు చేస్తు న్న ద్రోహం కనిపించడంలేదా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇంత అన్యాయం జరుగుతుంటే, ఈ మేధావులు ఇప్పుడెం దుకు నోరెత్తడంలేదు? ఎక్కడో తెలంగాణలో ఉండే ఆర్.కృష్ణయ్య జగన్ పంచనచేరి, ఆయనకు వత్తాసుపలికి, తాను బీసీల నాయకుడినని తనజాతిని నమ్మించి, రాజ్యస భ పదవి పొంది కనిపించకుండా పోయాడు. అదే వ్యక్తికి ఇప్పుడు జగన్ రెడ్డి బీసీ విద్యార్థులకు చేస్తున్న తీరని ద్రోహం కనిపించడంలేదా? బలహీనవర్గాల ప్రతినిధులమ మని, వారిని ఉద్ధరిస్తున్నామని చెప్పుకునేవాళ్ల నోళ్లు ఇప్పుడెందుకు మూతపడ్డా యి? ఐ.ఏ.ఎస్ అధికారులుగా ఉన్నవారు తమవర్గాలకు జరిగే అన్యాయంపై ఎందుకు పెదవి విప్పడంలేదు? అలానే మంత్రులు, ఉపముఖ్యమంత్రులుగా ఉన్న దళిత నేత లు తమజాతికి జరిగే అన్యాయంపై జగన్ ను ఎందుకు నిలదీయలేకపోతున్నారు? దళిత, బీసీ, మైనారిటీ ప్రజాసంఘాలు తమవర్గాల విద్యార్థులకు జరిగే అన్యాయంపై ఎందుకు స్పందించడంలేదు? ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ సృష్టించి మరీ జగన్ రెడ్డి, మెడికల్ సీట్లు అమ్ముకుంటుంటే జాతిరక్షకులు, కుహనా మేధావులు, ప్రజాసంఘనేత లు నిద్రపోతున్నారా?

### వైద్యవిద్య సీట్ల అమ్మకానికి సంబంధించిన జీవోలను తక్షణమే రద్దుచేయాలి..

750 మెడికల్ సీట్లలో అన్నికోటాలు పోగా, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మిగిలే అరకొర సీట్లను తనప్రభుత్వంలోని వారు, తాము నియమించిన వారే బహిరంగంగా వాటిని అమ్మకానికి పెడతారు. అందుకోసమే ప్రభుత్వం వైద్యవిద్య సీట్ల అమ్మకానికి జీవో తీసుకొచ్చినట్టు అర్థమవుతోంది. గతంలో 1983లో ఎన్టీఆర్ పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవడంకోసం క్యాపిటేషన్ ఫీజును రద్దుచేశారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఏకంగా ఫీజులతో పనిలేకుండా మెడికల్ సీట్లనే అమ్మకానికి పెట్టాడు. దళిత, బీసీ, మైనారిటీ వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థుల జీవితాల్ని నిప్పుల్లోకి నెట్టేస్తున్నా డు. వైద్యవిద్య సీట్ల అమ్మకానికి సంబంధించి ఇచ్చిన జీవోలను తక్షణమే ఉపసంహ రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన అర్హులై న వారికి మెడికల్ సీట్లు లభించేలా, ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్య త జగన్ రెడ్డిపైనే ఉంది.

### విలేకరులు ప్రశ్నలకు ధూళిపాళ్ల స్పందన...

ఏపీ మెర్క్ అనే కార్పొరేషన్ సృష్టించి దానిద్వారా మెడికల్ సీట్ల ఫీజులు, ఇతరసొమ్ము దానికి వచ్చేలా ఏర్పాటుచేశారు. విద్య, వైద్యం అనేవి ప్రజలకు అందించే తాహతు ప్రభుత్వానికి లేదా? వేలకోట్ల ఆదాయం వస్తోంది...లక్షలకోట్ల అప్పులు తెస్తున్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణానికి రూ.7వేలకోట్లు ఖర్చయితే, ఆ సొమ్ముని ఇలా రాబ ట్టుకోవాలని చూస్తారా? బీసీ, దళిత, మైనారిటీ వర్గాలకోసం జగన్ రెడ్డి రూ.7వేలకోట్లు ఖర్చుపెట్టలేడా? 17 వైద్యకళాశాలలు ఏర్పాటుచేస్తే, వాటిలో 5 కళాశాలలకే 750 సీట్లు వస్తే, భవిష్యత్ లో వచ్చే సీట్లు ఎన్ని? అన్నీ అమ్మేయడమే ధ్యేయంగా పెట్టుకు న్నారా? లక్షలకు లక్షలు పోసి వైద్యవిద్య సీట్లుకొని, చదువు పూర్తిచేసేవారు, భవిష్యత్ లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు అందిస్తారా?" అని నరేంద్ర ప్రశ్నించారు.

## 1998 డిఎస్సీ మిగిలిన అభ్యర్థులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలి...

**● పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఐఏఎస్ గారిని కలిసి అర్జీ ఇచ్చిన కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి , డియస్సీ పోస్టుల సాధన పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఇ శ్రీనివాస్ , పులివెందుల రమేష్ , గుడిశె మోహనరావు తదితరులు ...**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం ...

ఈ సంధర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘరా ష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి , నాయకులు గుడిశె మోహనరావు మాట్లాడుతూ

1998 DSC అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని అందోళన చేస్తున్న సమయంలో అధికారం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్న పాదయాత్రలో కలిసినప్పుడు 5887 మందికి ఉద్యోగాలు ఇస్తామని వాగ్ధానం చేసి 6754 సర్టిఫికెట్ల పరిశీలన చేసారని 4534 మందికి ఇస్తామని క్యాబినెట్ లో వాగ్ధానం చేసి 5887 జాబ్ క్యాలండర్ లో పోస్టులు ప్రకటించి 4072 పోస్టులు మాత్రమే అన్ని ఆధిపత్య కులాల వారికి ఇచ్చారని మిగిలిన 2862 ఇవ్వాలని కోరారు . వీరే SC, ST, BC, OBC , వికలాంగులు మరియు మహిళలు అందరికీ ఇవ్వాలని కోరారు. ఈ ఉద్యోగాల కోసం గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీయుత బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు గౌరవ శ్రీయుత సజ్జల రామకృష్ణారెడ్డి మిమ్ములను అభ్యర్థులు పలుమార్లు కలిసారని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీయుత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని మిగతా అభ్యర్థులకు ఇవ్వాలని కోరారు .

25 సంవత్సరాల నుండి ఉద్యోగాలు వస్తున్నాయని ఎదురుచూస్తున్నారని కేవలం బిఇడి చదివినందుకు టీచర్లు అనిపించుకుందామని, మరికొంత మంది కుటుంబాలు పోషించుకోవటానికి కష్టంగా ఉ న్నారని వారందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు .

గౌరవ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పరిశీలనలో సుమారు 2300 వరకు ఉన్నారని వీరందరికి పోస్టులు ఇవ్వడానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం బట్టి ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు . రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందన్నారు . అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఐక్యంగా పోరాటమే మార్గమని అందుకు అందరిని కలుపుకుని పోరాడటానికి అభ్యర్థులందరూ సిద్దం కావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పిలుపు ఇచ్చారు .

అంద్ర మాల్యాద్రి<br>
కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, 1998 DSC పోస్టుల సాధన పోరాట కమిటీ

## మరో విద్యార్థి బలి

తాడేపల్లి: KLU మరో విద్యార్థి బలి సౌర దీప్ చౌదరి మృతి మరవకముందే KLU లో మరో విద్యార్థి ఆత్మహత్య వారంలో ఇది రెండో దుర్ఘటన కర్నూల్ జిల్లా లక్ష్మీపురం కు చెందిన బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గడ్డం ప్రదీప్ రెడ్డి అనే విద్యార్థి బాయ్స్ హాస్టల్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య, కాలేజీలో జాయిన్ అయిన పది రోజులకే ఆత్మహత్య, చోద్యం చూస్తున్న అధికారులు, విద్యార్థుల ఆత్మహత్యలపై కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని పలు విమర్శలు ఆందోళన లో విద్యార్థుల తల్లి దండ్రులు, ఆత్మ హత్యలు గల కారణాలను విశ్లేషించని అధికారులు?ఆత్మ హత్యలకు గల కారణాలను అధ్యయనం చేసేందుకు కమిటీ వేయాలని కోరుతున్న తల్లి దండ్రులు కొంతమంది కాలేజీ యాజమాన్యాలు తమ ఒక సంస్థల్లో జరుగుతున్న గుట్లు రట్టు కాకుండా కొంతమంది మేదస్తు గల వారిని తమ సంస్థల్లో పిఆర్వోలుగా ఆ సంస్థలకి కాపలాదారులుగా పెట్టుకుని తమ అడ్డగో లు కార్యకలాపాలను విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ వారి మరణాలకు కారణాలు కారణం అవుతున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇలాంటి యాజమాన్యాలపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

# విఐటి-ఏపి ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**అమరావతి-28-07-2023**

**◆ విఐటి-ఏపి విశ్వవిద్యాలయం- వాధ్వాని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇగ్నైట్ (IGNITE) ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహణ**




విఐటి-ఏపి విశ్వవిద్యాలయం మరియు వాధ్వాని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇగ్నైట్ (IGNITE) ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం జూలై 25 న ప్రారంభమై మూడు రోజుల పాటు కొనసాగింది. వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడానికి మరియు భవిష్యత్ వ్యవస్థాపకులను పెంపొందించడానికి, అధ్యాపకులకు నైపుణ్యాలతో సాధికారత కల్పించే ప్రయత్నంలో భాగంగా , విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్ (VSB) మరియు ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ (IIEC) , వాధ్వాని ఫౌండేషన్ ఫౌండేషన్‌తో కలిసి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌పై ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఇగ్నైట్ (IGNITE)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులకు విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్ (VSB) డీన్ డా.ఎస్.ఎస్.శాంతకుమారి, స్వాగతం పలికారు మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాల్సిన అవసరాన్ని తెలియచేసారు.





ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా డా౹౹ సుజాత ఆర్ (ప్రిన్సిపల్ అధ్యాపకులు, వాద్వానీ ఫౌండేషన్) , జావేద్ అహ్మద్ (వాధ్వాని ఫౌండేషన్ రీజియన్ హెడ్(సౌత్)) వ్యవహరించారు. స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడంలో , నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో వారి అనుభవాలను ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు ద్వారా అందరితో పంచుకున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఫ్యాకల్టీ సభ్యులు ఎంటర్ప్రెనూర్ ఏకో సిస్టమ్ పై తమ అవగాహనను పెంపొందించుకోవడానికి, మెరుగైన అవకాశాలను గుర్తించడానికి మరియు కేస్ స్టడీస్ ద్వారా స్టార్ట్-అప్ వెంచర్‌లకు సంబంధించిన సవాళ్లు మరియు పరిష్కారాలను గురించి తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుంది.

ఈ సందర్భంగా విఐటి-ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా౹౹ ఎస్‌వీ కోటారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక వృద్ధిని సాధించడంలో మరియు ఉపాధి అవకాశాల కల్పనలో వ్యవస్థాపకత ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ఇంకా, ఈ కార్యక్రమం ఉద్యోగ సృష్టికర్తలను సృష్టించే సంస్థ యొక్క దృక్పథానికి అనుగుణంగా ఉందని మరియు నూతన ఆవిష్కరణలు మరియు సామాజిక ఆర్థిక అభివృద్ధిని పెంపొందించే లక్ష్యాలకు దోహదపడుతుందని తెలియచేసారు.

విఐటి-ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా౹౹ జగదీశ్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ విద్యాపరంగానే కాకుండా సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరిచి విద్యార్థులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు విఐటి-ఏపి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

డా.అమీత్ చవాన్ (డైరెక్టర్-IIEC) మాట్లాడుతూ విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో మరిన్ని వ్యవస్థాపక వెంచర్‌లను తీసుకురావాలనే దృష్టితో వాధ్వాని ఫౌండేషన్‌తో ప్రయాణం ప్రారంభమైందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

VIT-AP University<br>
(Beside AP Secretariat)<br>
Near Vijayawada, 522237<br>
Andhra Pradesh<br>
admission@vitap.ac.in<br>
0863 2370444<br>
7901091283


## RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్<br>
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిఓకె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్<br>
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666<br>
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666<br>
ఇమెయిల్: info.guntur@gemspublicschools.co.in<br>
వెబ్ : gemspublicschool-guntur.co.in<br>
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్** ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి **981075683,652246869**
- డా. రహీమ్ బాషా హసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ వి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

### • Apartment for Sale

Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing * Car parking available * 3rd floor, 3 bed rooms #Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers<br>
Eat Healthy<br>
Ph: 9849741984

**CONTRACT PROJECT JOBS**

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions

5) 2 years in GIS experience - 3 positions

Contact:<br>
Ramana-+919949794297<br>
ramana@sresol.com


## మన సినిమా బావుందని ఎవరినో కించపరచవద్దు-విష్వక్‌సేన్

**విశ్వక్సేన్** మాట్లాడుతూ "రాకేశ్ యాక్టర్‌గా నటిస్తూనే నిర్మాతగా కూడా మారడం ఆనందంగా ఉంది. ఆ ప్లెజర్ చాలా ఆనందంగా ఉంటుంది. మన సంకల్పం గట్టిదైతే ఏదైనా సాధించవచ్చు. ఈ చిత్రం హీరో వినోద్ కళ్లతో నటిస్తాడు. ఇప్పుడు నేను చేస్తున్న సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా పోస్టర్స్, టీజర్ అద్భుతంగా ఉంది. రాకేశ్‌కు ఆల్ ద బెస్ట్. మంచి విజయం సాధిస్తుందని నమ్ముతున్నా. ఇక చిత్రాల గురించి వసే నా రెండు చిత్రాల గురించి వచ్చేవారం నుంచి అప్‌డేట్స్ ఇస్తా. వాటిలోపాటు ఓ సర్‌ప్రైజ్ కూడా ఇస్తాను. ముఖ్యంగా ఈ వేదికగా ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. నాలాంటి వాళ్లు చిన్న హీరో అయినా చేస్తున్న పనిలో బిజీతో కొన్ని సందర్భాల్లో ఎవరికీ టైమ్ ఇవ్వలేము. కథలు వినలేము. తెలుగులో ఏ సినిమా హిట్ అయినా ఎక్కువశాతం ఆనందించేవాళ్లు ఉంటారు. ఏడ్చేవాళ్లు చాలా తక్కువ ఉంటారు. ఇటీవల నాపై కొన్ని మీమ్స్ వచ్చాయి. కథ చెబుతానంటే టైమ్ ఇద్వలేదు.. వినలేదు అని. గంట సేపు ఓ మనిషికి కూర్చోబెట్టి తిరస్కరించడం ఇష్టం లేక నా నోటి నుంచి వచ్చిన జవాబు అది. చిన్న సినిమాగా మొదలన ఆ చిత్రం పెద్ద హిట్ అయితే ఆనందించారు. డైరెక్టర్స్ గ్రూప్‌లో ఆ చిత్రం ట్రైలర్ రాగానే బావుందని మొదటి స్పందించింది నేనే'. ఆ చిత్రం నేను చేయాలి. కానీ కుదరలేదు. మన సినిమా బావుంటే తల ఎత్తుకునేలా ఉండాలి. మన సినిమా బావుందని ఎవరినో కించపరచవద్దు. అదొకటి నాకు బాధ అనిపించింది" అని అన్నారు.

నిర్మాత రాకేశ్ వర్రే మాట్లాడుతూ " హీరోగా నేను చేసిన ఎవరికి చెప్పొద్దు' వచ్చిన మూడేళ్లకు ఈ సినిమా చేశారు అయితే నిర్మాతగా ఈ సినిమా చేశా. నా మొదటి సినిమాకు ఎవరైతే సాయం చేస్తాననుకున్నానో వారు చేయలేదు. అప్‌కమింగ్ డైరెక్టర్స్ శశికిరణ్ తిక్కా, రాహుల్ సంక్రిత్యన్, తరుణ్ భాస్కర్‌లతోపాటు సుకుమార్, కొరటాల శివ వంటి దర్శకులు సపోర్ట్‌తో ఆ సినిమా విడుదల చేయగలిగా. మూడు రోజుల్లో తీసేయాల్సిన




సినిమా 30 రోజులు ఆడింది. ఇప్పుడు అదే సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో పాపులర్ సినిమాలో ఒకటిగా నిలిచింది. తర్వాత నేనేం చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో 'స్నేహితుడి ద్వారా 'పేక మేడలు' కథ వచ్చింది. నచ్చి నేను హీరోగా కాకుండా నిర్మాతగా ఈ సినిమా మొదలుపెట్టా. హైదరాబాద్‌లోని ఓ బస్తీలో సాగే కథ ఇది. ఈ సినిమాకు వర్క్‌షాప్ చేశాం. 'ఎవరికీ చెప్పొద్దు' చిత్రం తర్వాత వస్తున్న చిత్రం కావడంతో స్టాండర్డ్‌గా చేశాం. విష్వక్ గెస్ట్‌గా ఎందుకనే ప్రశ్న ఎదురైంది. తన కమిట్‌మెంట్ నాకు ఇష్టం. ప్రారంభంలోనే తను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. స్టార్ కావాలని అందరూ అనుకుంటారు. 'ఫలక్‌నుమా దాస్' చిత్రంతో తనని తానే స్టార్ చేసుకున్నాడు. ఎవరు అతన్ని స్టార్‌ని చేయలేదు. విశ్వక్‌తో మొదటి సినిమా చేసిన యాకుబ్ ఇప్పుడు నాతో సినిమా చేస్తున్నాడు. విష్వక్‌గా డెడికేటింగ్ చేయాలి అని వర్క్‌షాప్‌లో యాకుబ్ తరచూ చెబుతుండేవాడు. నేను అదే ఫాలో అయ్యా. ఇప్పుడు నేను పిలవగానే కాదనుకుండా టీజర్ రిలీజ్‌కి వచ్చాడు. ఈ చిత్రానికి వినోద్, అనూష యాప్ట్. వాళ్లిద్దరిమీదే సినిమా నడుస్తుంది. ఉత్తమ ఆర్టిస్ట్ కూడా వచ్చేంతగా యాక్ట్‌చేశారు.

దర్శకుడు నీలగిరి మాట్లాడుతూ "చైల్డ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాలు చేశా. దీక్షితులుగారు మా మాస్టర్. యాక్టింగ్ స్కూల్‌లో ఉన్నప్పుడే దర్శకత్వంపై ఆసక్తి ఉండేది. అనీస్ కురువిళ్లా దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశా. అప్పుడే ఈ కథ నా మనసులో మెదిలింది. బస్తీ లైఫ్ ఎలా ఉంటుంది. అక్కడ ఎవరు పేక మేడలు కడతారు అన్న కాన్సెప్ట్‌తో ఈ చిత్రం చేశాం. ప్రతి ఒక్కరికీ జీవితంలో ఎదురయ్యే కథ ఇది. ఇలాంటి కథ బయటకు వెళ్తే బజ్ క్రియేట్ అవుతుందని నమ్మి చేశాం.రాకేశ్‌గారు విన్న వెంటనే నిర్మాతగా ఓకే అన్నారు. అలాగే మంచి టీమ్ కుదిరింది. హీరోహీరోయిన్లు యాప్ట్ అయ్యారు.

వినోద్ మాట్లాడుతూ "పేక మేడలు' చిత్రంలో నేను చేసిన పాత్ర ఎప్పటికీ ప్రత్యేకంగా నిలుస్తుంది. సెకెండ్ లాక్‌డౌన్‌లో నాకు వచ్చిన ఆఫర్ ఇది. సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఈ మెసేజ్ చూసి ఫేక్ అనుకున్నా. బట్ ప్రయత్నం చేశా. సినిమాలో భాగం అయ్యా. ఈ సిననిమా జర్నీ బ్యూటిఫుల్‌గా సాగింది. తెలుగు సినిమాలో నాన్ తెలుగు హీరోని తీసుకోవడం అంటే ఎంతో నమ్మకం ఉండాలి" అని అన్నారు.

హీరోయిన్ అనుష సినిమాలో అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేసి సినిమా సక్సెస్ కావాలని అభిలాషించారు.

తారాగణం: వినోద్ కిషన్, అనూష క్రిష్ణ<br>
సాంకేతిక విభాగం :<br>
బ్యానర్: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్<br>
రచన & దర్శకత్వం : నీలగిరి మామిళ్ళ<br>
నిర్మాత : రాకేష్ వర్రే<br>
సహ నిర్మాత: వరుణ్ బోర<br>
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కేతన్ కుమార్<br>
లైన్ ప్రొడ్యూసర్: అనూష బోర<br>
డి ఓ పి: హరిచరణ్.కె<br>
సంగీతం: స్మరన్<br>
సౌండ్ డిసైనర్: రంగనాథ్ రేవి<br>
సౌండ్ మిక్సింగ్: కన్నన్ గన్ పత్<br>
ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం<br>
ఎడిటర్: సృజన అడుసుమిల్లి ,హంజా అలీ<br>
కాస్ట్యూమ్ డిజైనర్: మేఘన శేషవపురి<br>
స్క్రీన్ ప్లే : హంజా అలీ - శ్రీనివాస్ ఇట్టం- నీలగిరి మామిళ్ళ<br>
డైలాగ్స్ & లిరిక్స్ : భార్గవ కార్తీక్<br>
పీఆర్వో: మధు వి ఆర్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan